జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 36
స్థాపితం: 1930
28-8-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

మంత్రినే చిన్నబుచ్చి పంపుతారా?

జమీన్‌రైతు గతవారం ప్రచురించిన వార్త, నెల్లూరుజిల్లా రాజకీయాలకు సంబంధించినంతవరకు రాజధానిలో ఒక బాంబులాగా పేలింది. ముఖ్యమంత్రితో రెవిన్యూమంత్రి అంతరంగికంగా జరిపిన సంభాషణ వెల్లడికావడం, అ మేరకు పొత్తు పోకుండా అచ్చుకావడం తెలుగుదేశం వర్గాలలో తీవ్రసంచలనం రేకెత్తించాయి. పైపెచ్చు, ఈ వార్తపై నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ రమేష్‌రెడ్డి ప్రతిస్పందించిన తీరుకూడా గంతిపేట కార్యాలయంలో కలవరం కల్గించింది.

శనివారం సాయంత్రానికే ఈ వార్త తరవాతి తాజా పరిణామాలు ముఖ్యమంత్రి దృష్టికి వచ్చాయి. రెవిన్యూ మంత్రిని అభిశంసించడానికి కౌన్సిల్ సమావేశం ఏర్పాటవుతుందన్న సంగతి ఆయనకు తెలిసింది. అయితే ఆయన దీన్ని సీరియస్‌గా తీసుకోలేదు. సోమవారం వేకువన శ్రీనివాసులురెడ్డి ఎన్టీఆర్ తో ఈ విషయం ప్రస్తావించారు. తీర్మానం జరిగితే పార్టీ ప్రతిష్ఠకు దెబ్బ తగులుతుందని హెచ్చరించారట. దానితో ఎన్టీఆర్ ప్రక్కనేవున్న ఇంటెలిజెన్స్ అధికారులను సమావేశం వివరాలని వర్తమానం పంపమని ఆదేశించారట. తర్వాత పత్రికా విలేఖరుల సమావేశంలోకూడా అభిశంసన ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఖండించారు. ఇది పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.

అయితే బుధవారం తనను కలిసిన చిన్న రమేష్‌రెడ్డి పట్ల ఆయన మామూలు ఆప్యాయతనే ప్రదర్శించారు. రమేష్‌రెడ్డి జమీన్‌రైతు పత్రికతోపాటు, తెలుగు వాలను బట్టి, ముఖ్యమంత్రి రమేష్‌రెడ్డిని క్షమించి వదిలేసినట్లే భావించవచ్చు. తనకు అత్యంత ప్రీతిపాత్రుడని తెలిసి వచ్చాకే, రమేష్‌రెడ్డిపై నిందలువేయడం

మా హైదరాబాదు ప్రతినిధి

గ్రామీణక్రాంతిపథం పైలట్‌గా ముఖ్యమంత్రికి చూపారు. తనపై లేనిపోని అపవాదులు వేస్తున్నారని, కౌన్సిలర్లలో ముఖాశేర్వరని(?) ఎగద్రోలుతున్నారని ఫిర్యాదు చేశారట. ఇవన్నీ ముఖ్యమంత్రి సావధానంగావిని రేపు శ్రీనివాసులురెడ్డిగారితో మాట్లాడుతాం రమ్మని చెప్పి పంపారు.

ఈ వార్త వ్రాసే సమయానికి (బుధవారం సాయంత్రం) శ్రీనివాసులురెడ్డి నగరానికి తిరిగి రాలేదు. ముఖ్యమంత్రి ఎదుట జరిగే సమావేశానికి రమేష్‌రెడ్డితో సమావేశంగా కూర్చుని, సమాధానం చెప్పడానికి ఆయన సంసిద్ధత వ్యక్తం చేస్తారా అన్న విషయం తెలియలేదు.

అయితే ఇప్పటివరకు తెలుస్తున్న వివరాల పట్ల ఆయన మనసు కష్టపెట్టుకున్నట్లు తెలుస్తూంది. పైపెచ్చు, రమేష్‌రెడ్డి ముఖ్యమంత్రి దగ్గర గద్గద కంఠంతో మాట్లాడటం, మీకు చెడ్డపేరు వచ్చేట్టుంటే ఈ క్షణం నే రాజీనామా చేస్తానని చెప్పడం ఆయన్ను కదిలించి వేశాయట. రెవిన్యూమంత్రి తన దగ్గర ఆరోపణలు చేసింది వాస్తవమేనని కూడా ఆయన చెప్పారట.

మొత్తం:మీద ఈ వివాదంలో రెవిన్యూ మంత్రి రాజకీయ తలవంపులు, స్థాయి కంటే రమేష్‌రెడ్డి పట్ల అభిమానమే ముఖ్యమంత్రికి అధికం కావడం, శ్రీనివాసులురెడ్డిగారిని చిన్నబుచ్చడమే అవుతుంది. ఆయన దీనికి ఎట్లా స్పందిస్తారో చూడాలి ★

మహర్దశకు గ్రహణం?

(మా హైదరాబాదు ప్రతినిధి)

రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై ముఖ్యమంత్రి ఓరచూపు, కోరచూపు ప్రసరించాయా? గత వారం రోజులుగా రాజధానిలో నాటకీయంగా సంభవిస్తున్న పరిణామాలు చూస్తుంటే శ్రీనివాసులురెడ్డి రాజకీయ మహర్దశకు గ్రహణం పడుతున్నట్లే కన్పిస్తూంది.

తెలుగుదేశం ఆవిర్భావంనుంచి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పెద్దగా పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం పెట్టుకునేవారు కారు. తన జిల్లా, తన జెండా వారకే పరిమితమై నా చిన్ని పొట్టకు మంత్రిపదవే శ్రీరామరక్ష అని సరిపెట్టుకుని, కాలంగడిపేవారు. జిల్లా రాజకీయాలలో కూడా ఆయన ప్రత్యక్ష జోక్యం పెద్దగా వుండేది కాదు. అటువంటిది- ఇటీవల కాలంలో ఆయన ప్రతి చిన్న విషయంలోనూ ప్రమేయం పెట్టుకుంటున్నారు. ప్రతి సభలోనూ, ప్రభుత్వంలో తనది రెండవ స్థానమని ప్రకటిస్తున్నారు. జిల్లాలో తనమాటే చెలామణి కావాలని పట్టుబడుతున్నారు.

రెవిన్యూ మంత్రిలో ఈ మార్పు ఎన్టీ రామారావు చాలాకాలం క్రితమే పసిగట్టారు. అయితే, కేంద్రంపై దాడికి సాధనంగా ఉపయోగపడుతుండటంతో ఆయన చూసీ చూడనట్లు సరిపెట్టుకుంటున్నారు.

మొన్న నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి బహిష్కరణ సమయంలో మంత్రి ధోరణి ఆయనకు మనస్తాపం కల్గించినట్లుంది. శివశంకరకు సమాధానం చెప్పను పత్రికా విలేఖరుల సమావేశం పెట్టుకుంటే తిరస్కరించడమేకాక, కొంచెం జోరుగా మాట్లాడటంతో శ్రీనివాసులురెడ్డి పట్ల ముఖ్య

—మిగత 7 వ పేజీలో

నీ నగుమోము ఇక మేము చూడగలమా?



కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతిస్వామి అంతర్ధానం వెనుకవున్న అంతరార్థం ఇప్పటికీ అంతు తెలని సమస్యగానే వుంది. చెక్కుచెదరని చిరునవ్వు, తేజస్సుతో ప్రకాశించే వదనం గంభీరమైన వాగ్ధోరణితో లక్షలాది హిందువులను సమ్మోహితులను చేసిన స్వామీజీ పునర్దర్శనం కోసం ప్రార్థించవలసినదే!

'సర్వోదయ'లో సంక్షోభం

సర్వోదయ కాలేజి పాల్కవర్గంలో [illegible] కరస్పాండెంట్ శ్రీ [illegible] [illegible]

[illegible] అయితే మొన్న 22 వ తేది సాయంత్రం పెద్ద హడావుడి. ఆరాంభం [illegible] సర్వోదయ ఎడ్యుకేషనల్ కమిటీ కార్యవర్గ సమావేశంలో [illegible]

[illegible] ఆయన స్థానంలో [illegible] జాయింట్ సెక్రటరీ శ్రీ ఎం. ఎల్. [illegible] కరస్పాండెంట్ [illegible] స్వీకరించారు.

[illegible]

—కొరవ 10 వ పేజీలో

చేతులు మారింది!



తరంగాలు

తెలుగుముఠాలతో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌లో ముఠాలు మామూలు సంగతే. గాంధీకి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ [illegible] ముఠా నాయకుల వెంట తరగులు [illegible] కాంగ్రెస్ వాదులకు మామూలే! ఎవరికి అధికారంవుంటే వాడి చెప్పులు కూడా మోసి మెప్పు పొందడానికి సిద్ధమే! అయితే కాంగ్రెస్‌లో వుంటూ, ఇంకొక పార్టీలోని ముఠాలను సమర్థించడానికి పోటీలు పడడమే విడ్డూరమైన విషయం; అదీ ప్రబల శత్రువైన తెలుగుపార్టీ చెప్పుక్రింద తలలాగా వుండడానికి [illegible] ముందుకు దూకడమే చూడడానికి వికారంగా వుంది.

నెల్లూరు టౌన్‌లోని కాంగ్రెసు వాదులలో ముష్పాతికభాగం ఈరోజు తెలుగు తీర్థం స్వీకరించినవారే; [illegible] మననులకు పసుపురంగు పులుముకొన్నవారే! మున్సిపాలిటీ విషయాలలో వీరి ధోరణి మరీ మితిమీరిపోయినట్టుంది.

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు రాష్ట్రమంతటా సిపిఎం పార్టీని, వాయకులను హోల్‌మొత్తంగా కొనుగోలుచేసి; తనకు, తన పార్టీకి 'హిస్‌మాస్టర్స్ వాయిస్'గా తయారుచేసుకొంటే-రమేష్ రెడ్డి అన్నగారి అడుగుజాడలలో నడిచి కాంగ్రెస్ కౌన్సిలర్లను మునిసిపాలిటీ ముంగిట కట్టిపడేశాడు. అది మంచైనా, చెడైనా ఛైర్మన్‌కు వత్తాసు పల్కడమే వీరి 'డ్యూటీ'; [illegible] విసిరేసి [illegible] చేస్తుంటాడాయన వీరికి!

ఇంకొక గ్రూపు వుంది. వీరికి మంత్రి అంటే మహామోజు [illegible] ఛైర్మన్. ఆయన [illegible] మంత్రిని [illegible] ఛైర్మన్ [illegible] (పాతమిత్రుడు [illegible]) [illegible] 'కావనాలు', 'ఏప్'లు తప్ప [illegible] దొరుకుతున్నట్టు లేదు; వీరి నాయకత్వంతో మొగ మాటాలు పెంచుకుని, మంత్రిని 'ఫిక్స్' చేసి, [illegible] యోగం నాయకులకే పామికమని చెప్తారు.

అమర్త్య [illegible] ప్లానింగ్ కమిటీ ఎన్నికలో కాంగ్రెస్ వాదులు ఛేర్మన్‌కు [illegible] [illegible] చాలా తెలుసు [illegible]; మునిసిపల్ [illegible] తంలో, ఇతరత్రా ఆరోపణల [illegible] తరుస్తున్న ఛేర్మన్. [illegible] పట్టాను 'ఈనాడు' పత్రికా విలేఖరిని [illegible] అందమైన [illegible] ఆశ్వేషించారు; అప్పుడు రెవిన్యూ మంత్రి విమర్శల [illegible] తగలకుండా అంగరక్షకులై నిలుస్తున్నారు.

[illegible] ఛేర్మన్‌తో లాలూచీ అయితే, వారికి మంత్రితో ముఖాముఖీ! అంతే తేడా! ఈ సర్దుబాటు తత్వం ఎంత వ్యాపించి పోయిందంటే-[illegible] అధ్యక్షుడి ఇంట్లోనే చీలికతేర్పడి, [illegible] గారు [illegible] ముఠా [illegible] వచ్చిందట

అంటే [illegible] కాని, ఇటువంటి రాజకీయ నపుంసకత్వంతో కాంగ్రెస్ పదవు తీసేకంటే, మందగా పోయి ఆ తెలుగుదేశంలోనే చేరిపోకూడదా అందరూ? కాంగ్రెస్‌కు పీడా తొలగుతుంది; [illegible] 'కాలర్స్' దొరుకుతాయి!

—కొరవ 10 వ పేజీలో

కుక్క సంతను తలపించిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం!

[illegible]

రెవిన్యూమంత్రి అభిశంసనకు యత్నం- ముఖ్యమంత్రినుంచి 'స్టే' ఆదేశం!

[illegible]

సంచలనం సృష్టించిన జమీన్‌రైతు వార్తా కథనం!

[illegible]

—కొరవ 8వ పేజీలో

యాలము ప్రకటన యాలం తేది 14-9-87

నెల్లూరు అఫిషియల్ రిశీవరు కోర్టులో

కావలి సబ్ కోర్టు ఐ. పి. నెం. 11/78

మునగా శ్రీరాములు S/o వెంకటసుబ్బయ్య, కోవూరు. -ఇన్‌సాల్వెంటు

పై నెంబరు ఐ. పి. లో ఇన్‌సాల్వెంటు తాలూకు యీ క్రింద కనుబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తులను 14-9-1987 తేది ఉదయం 11 గంటలకు నెల్లూరులో ఈ ఆఫీసులో నావల్ల బహిరంగముగా యాలము జరుపబడును. పాటదారులు షరతులు ఆస్తిహక్కు వగైరాలు ఈ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

Schedule of property

The lands situated in Kovur village within the Sub-Registration of Kovur and District Registration of Nellore.

Item 1. S. No. 1114/1. Extent III Ankanams and 30 Sq. Feet in Plot No. 15 in Ac. 0-87 cents bearing plan No. 53/76 approved by the Director of Town Planning Hyderabad within the following boundaries: East: The vacant site of Buddi Kamalamma and others. South: Street. West & North: The land of Davanam Venkata Seshu.

Item No. 2: S. No. 1889. Extent Ac 0-71 cents within the following boundaries: East, South and West: The land of Katamreddy Venkatarami Reddy and others. North: Irrigation Channel.

Item No. 3: The site with the construction of Asbestos Sheet Shed in the extent of 50 Ankanams situated in Ist ward, Padugupadu Village within the following boundaries: East and South: The site of Ramireddy Rama Sesha Reddy. West: Road North: Irrigation Channel.

Item No. 4: The Lands situated in Vedayapalem Village, Nellore Taluk, Nellore District within the Sub-Registration of Nellore and District Registration of Nellore,

(a) S. No. 1	Dry	R. S. No. 87		Ac. 8-25
(b) S. No. 2	,,	,,		Ac, 0-89
(c) S. No. 3/2	,,	,,		Ac. 1-90
(d) S. No. 6	,,	,,		Ac 1-51
			Total	Ac. 11-84

Out of which the boundaries of plot No. 71 which belongs to petitioner (insolvent) situated in Vedayapalem Village, Nellore Taluk, within the following boundaries: East: 20 Feet width of Road. South: Plot No. 72; West: Plot No. 66. North: The plot of Arigala Subbaramaiah and Mallembaka Subrahmanyam bearing plot No. 67. Extent: 34 Ankanams.

N. B.: Items 1 to 3 will be auctiond subject to mortgage.

-V. ANKI REDDY,
Official Receiver.

నెల్లూర్లోనూ గణేశ నిమజ్జనోత్సవమట!

[illegible]

స్వాతంత్ర్య వేడుక

[illegible]

నెల్లూరు సంగతులు

[illegible]

వారు ఆయా మండలాభివృద్ధి అధికార్లను కలుసుకుని, వివరాలు తెల్సుకోవచ్చు.

మానవహక్కుల సమాజ్ సేవ

[illegible]

—కొరవ 8వ పేజీలో

ఎందుకీ వెన్నెల?

[illegible]

-దగ్గుపాటి పద్మాకర్

[illegible]

కావలి సబ్ జడ్జివారి కోర్టులో

E. P. 37/83 O. S. 26/79

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా rep. by బ్రాంచి మేనేజర్, కావలి -పిటిషనరు/DHR

తొండెపు సుబ్బరామయ్య -రెస్పాండెంట్/JDR

ఈ క్రింది షెడ్యూలుదాఖలా JDR కు హక్కు అనుభవంగల మార్టిగేజ్ స్థిరాస్తిని పై కోర్టులో 14-9-87 తేదిన బహిరంగముగా వేలము వేయబడును. పాడదలచినవారు పైకోర్టులో ఆ రోజున ఉదయం 10-30 గంటలకు హాజరై పాడుకొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు డి. రి. [illegible] కావలి తాలూకా, [illegible] గ్రామంలో JDR కు హక్కు అనుభవంగల (1) పట్టా నెం. 225 [illegible] సర్వే నం. 334 [illegible] 4.60 [illegible] 1.86 [illegible] పూర్తి విస్తీర్ణం

వాడి క్రయం: రు. 2000-00
అమినా క్రయం: రు. 40000-00

(2) [illegible] సర్వే నెం. 424/1 [illegible] 9.38 [illegible] 3.12 [illegible] సర్వే నం 424/1 [illegible]

వాడి క్రయం: రు. 8000/-
అమినా క్రయం: రు. 30000/-

తేది: 14-9-87. పెండలి శ్రీనమూర్తి

పెండలి ఈశ్వరప్రసాద్, [illegible]

జమీన్ రైతు

ప్రతిపక్షాల కలలు

ప్రతిపక్షాల కలలకు కళ్లాలు తప్పుతున్నాయి; వారి దురాశలకు, దురాలోచనలకు పట్టపగ్గాలు లేకున్నాయి; దేశంలో కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టేయాలని, రాజీవ్‌గాంధీని నామరూపాలు లేకుండా చేయాలని వీరు కంటున్న కలలు, వన్నుతున్న వన్నాగాలకు మితం వుండడంలేదు; అంతం కన్పించడం లేదు.

వారు, వీరనే తేడా లేనేలేదు. ఎన్టీరామారావు నుంచి నంబూద్రిపాద్ వరకు, హెగ్డేనుంచి వి. పి. సింగ్ వరకు, చంద్రశేఖర్ నుంచి సత్యపాల్‌మాలిక్ వరకు ప్రతిఒక్కరికి ప్రధాని కుర్చీపైనే కన్ను; అదే తపన, అదే ఆరాటం, అదే సర్వమూ! ఎన్నికలు రెండేళ్ళలో వున్నాయన్న ప్రతిసారీ ప్రతిపక్షాలు ఇటువంటి స్వప్నలోక విహారాలు చేయడం సాధారణమే; అధికారంలోకి తాము వచ్చేస్తున్నామన్న భ్రమ కల్పించడమూ వారికి అలవాటే. కానీ ఇప్పుడు వీరి ప్రవర్తన మరీ పెడమార్గాలు పడుతూంది.

రాజీవ్‌గాంధీని అవినీతిపరుడుగా చిత్రించి, వి.పి. సింగ్‌ను జయప్రకాశ్‌నారాయణ్ వంటి నాయకుడుగా ప్రజలముందుకు నెట్టి, దేశంలో ఎమర్జెన్సీ ముందునాటి కల్లోలపరిస్థితులు కల్పించి తమకు అనుకూలమైన వాతావరణం సృష్టించుకోవడానికి ప్రతిపక్షాలు చేయని ప్రయత్నంలేదు. బోఫోర్స్ వంటి సున్నితమైన అంశాన్ని పట్టి, లాగి, పెరికి, సాగదీసి, పీకదీసి, ప్రజల దృష్టిని ఆకర్షించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఈ ఒక్క విషయంతోనే రాజీవ్‌గాంధీని కూలదోయాలని, కూలద్రోయగలమని అనుకుంటున్నారు. నంబూద్రిపాద్ అయితే వామపక్ష ఫ్రంట్‌ను భారతీయులు ఆదరించి, అందలమెక్కిస్తారని ఆశపడుతున్నారు.

అయితే, నిజానికి ప్రతిపక్షాలకు భారతదేశాన్ని పరిపాలించే అర్హత వుందంటారా? ఒకసారి జనతా ప్రయోగం చవిచూచిన తర్వాతకూడా ప్రజలు వీరిని విశ్వసిస్తారంటారా? ఇప్పటికి ప్రతిపక్షాలలో ఐక్యత లేదు; సిద్ధాంతాలలో, విధానాలలో, పోకడలలో భావసారూప్యత లేదు; ఒకరంటే ఒకరికి పడదు; ఏ ఇద్దరిలోనూ పరస్పర విశ్వాసం లేదు; ఏ ఒక్క నాయకుడికి, పార్టీకి దేశవ్యాప్త పలుకుబడి, ప్రజలలో గుర్తింపు లేదు. ఇరుగుపొరుగు రాష్ట్రాలలో వుండే ప్రతిపక్ష ముఖ్యమంత్రుల మధ్యనే పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. ఒక్క కాంగ్రెస్‌పార్టీని పదచ్యుతం చేయడంలో తప్ప, ఇంకెందులోనూ వీరి మధ్య సయోధ్యత కుదరదు. ఇటువంటి నాయకులు, పార్టీల చేతిలోకి పరిపాలన వెడితే దేశం ముక్కచెక్కలు కావడం ఖాయం.

ఎప్పుడో వస్తాయనుకునే ఓటకోసం ఇప్పటినుంచే సిపిఎం వంటి పార్టీలుకూడా అడ్డమైనగడ్డి కరవడానికి సిద్ధపడడం చూస్తుంటే విచారం కల్గుతూంది. ఎన్టీఆర్ వంటి పచ్చి ఫ్యూడల్‌శక్తుల ప్రాపకంలో పెరిగిపెద్దకావడానికి వీరుపడుతున్న తాపత్రయంచూస్తుంటే జాలికల్గుతూంది. ఎక్కడ కమ్యూనిస్టుపార్టీ? ఎక్కడ ఎన్టీఆర్? అల్లుళ్ళంటే ప్రేమ, అవినీతితో పుచ్చిపోయిన వ్యక్తిత్వం, నియంతృత్వం పట్ల మోజు, స్వంత ఆస్తుల పెంపుకోసం చట్టాలను అతిక్రమించే సాహసం. . . సర్వ అవలక్షణాలూ మూర్తీభవించిన ఎన్టీఆర్‌తో వామపక్ష ఫ్రంట్ ఏర్పాటుచేస్తామని నంబూద్రిపాద్ ప్రకటిస్తుంటే. ఈ దేశంలో కమ్యూనిస్టుపార్టీలు, కమ్యూనిస్టు ఉద్యమం ఎంతఅధఃపాతాళానికి క్రుంగిపోతున్నాయా అన్పిస్తుంది.

వి.పి. సింగ్ పరిస్థితికూడా అంతే. ఆయన ఆర్థికమంత్రిగా నిజాయితీతో వ్యవహరించి, మేధావుల అభిమానం చూరగొనడానికి స్వేచ్ఛ కల్పించింది రాజీవ్‌గాంధీయే. పారిశ్రామికవేత్తల కన్నెర్రకు తన ప్రభుత్వం గురైనా, అత్యుత్సాహ ప్రదర్శనతో కొందరు అన్యాయంగా అత్యాచారాలకు గురైనారని తెలిసినా ఆయనెప్పుడూ వి. పి. సింగ్‌ను అడ్డుపెట్టలేదు. ప్రక్కనేవుండి, నమ్మించి, ఎవరో చేసిన తప్పులను ప్రధానిపైకి నెట్టి, రాజకీయంగా తాను లబ్ధి పొందడానికి, వంచనకు పాల్పడిన వ్యక్తి వి. పి. సింగ్. ఇటువంటి స్వాములను నమ్ముకుని ప్రతిపక్షాలు అందలమెక్కచూడడం దేన్నో పట్టుకుని గోదారి ఈదబోవడమే అవుతుంది.

ప్రతిపక్షాలెన్ని నక్కజిత్తులు పన్నినా, దేశహితం కోరే ఏ వర్గం ప్రజలూ వీరి మాయలకు భ్రమసిపోరు!

జమీన్ రైతు

27.8.1937

బొబ్బిలి రాజాగారి త్యాగం

బొబ్బిలి రాజాగారు కాంగ్రెస్ వారి మద్యపాన నిషేధ ప్రచారానికి అనుకూలంగా తమ సంస్థానంలో వుండే ఈతచెట్లను కల్లుగీతకు ఇవ్వరాదని ఉత్తర్వులిచ్చి. ఆ విషయం జిల్లాకలెక్టరు ద్వారా ఎక్సైజు శాఖవారికి తెలిపారట. రాజాగారికి దీని వలన నష్టం 10 వేలు. ఈ విత్త సంస్కారం అధికారంలో వున్నవుడు కలిగుంటేదానివిత్యాగమనిపిలుస్తుము.

నెల్లూరు ముచ్చట్లు

అధికర్షక సిఫార్సు చేస్తావని హిందూదేశంలో ఒకనోరుగల్ల కరణం రు500లు అడ్వాన్సుతీసుకొన్నాడని ఆకాశవాణి అంటుంది. ఇది నిజమైతే హేమాహేమీలు గూడా బోల్తాపడుతున్నారన్నమాటే!

○ ○ ○

నెల్లూరు గవర్న్మెంటు ట్రెయినింగు టీచరొకరు ఇద్దరు మిత్రులతో స్కూలుకు వెళ్లితే హెడ్‌మాస్టరు (బి.) పోయి టీచర్ని ఆక్షేపించారని గ్రామ పెద్దలు అంటారు. ఇది నిజమైతే ఈ హెడ్‌మాస్టరు "రాజగోపాల..." కంటె వెనక తెంచి కూర్చున్నాడన్నమాట. అంతకంటె పరిజ్ఞానంగూడ పూజ్యమైన ఉపాధ్యాయ శ్రేష్ఠులు ఇంకా హిందూదేశంలో వున్నారంటే తెల్లదొరలు నవ్వరోతారేమో!

○ ○ ○

50 ఏళ్ల క్రితం ఈవారం

రాజకుమారా! ఇంకా యీ అధికార్లను మార్పించే వ్యామోహమ్మింకి బుద్ధి మరల్పలేదా? వెంకటగిరి పబ్ ఇన్‌స్పెక్టరు రంగారెడ్డిగారిని మార్పింపాలని పట్టుపట్టి వున్నావటే! రేపు రాజగోపాలాచారిని కూడా మార్పిస్తానంటావు కాబోలు? పిచ్చిదొరా! కాలం మారిందిగదయ్యా!

-విమర్శకుడు

(రంధ్రాన్వేషి) కట్టుకుంది; ఇది అలియంగా ఇట్టే కట్టుకుంది రామలింగారెడ్డిగారు స్త్రీలు ఎక్కడా నిలువక రంగులు మారుస్తారుగాని త్రికరణ, పాండిత్యంలో, విద్యలోనైపుణిలో, ఒకేనట్లు పేరు పెట్టడంలో, తెలుగువారిలో ఏకీ పాటి లేదు. ఈదినాలలో కాంగ్రెస్ సూత్రం వదలకుంటేనా? ఆంధ్రులచేత బ్రహ్మరథం పట్టించుకోవలసినవారే గదా!

○ ○ ○

మొన్న ఈ శంకితుడు నెల్లూరు వచ్చి, విద్యాలయాలచూసి "విద్యార్థులున్నారుగాని, విద్యలేదు" అన్నారట. ఇదే నిజమైతే నాణేయను పర్వహక్కులుగల రెడ్డిగారు ఏమి చేయదలచుకున్నారు? విద్య లే పోవుటగాదు, కొన్నిచోట్ల విద్యార్థులకు అవమానాలు - పోషణ కర్తలకు వ్యయప్రయాసలు అపారంగా వున్నవి. కాబట్టి ఈ స్థితిని బాగుచేస్తే రెడ్డిగారికి పుణ్యముంటుంది. ముగమోటాలు లెక్కచేయని రెడ్డిగారు ఉపాధ్యాయులకు - పాఠశాల అధికారులకు మనవు నొచ్చుకుంటుందని తాత్సారం చేయకుందురుగాక.

—హాలికుడు

డాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీసుఅరికట్టను జి ఓ జారీచేస్తే సరిపోతుందా?

గవర్న్మెంటు డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయకూడదని ప్రభుత్వం జీవో తెచ్చినందున డాక్టర్లు కోర్టుకెళ్ళి, ఫెయిల్ అయి, బోర్డులు తిప్పేసుకున్నారు. అయితే నిజంగా గవర్న్మెంటు డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు మానుకున్నట్లేనా? ఎవరైనా ప్రైవేట్లు నిఘా వేసి వున్నారా? దొరికిన దొంగలను పట్టుకున్నారా? చర్య తీసుకుంటున్నారా? డాక్టర్లు కొందరు పదిరూపాయలకు కక్కుర్తిపడి మెడికల్ సర్టిఫికెట్లు ఇస్తున్నారే! దీన్ని వర్కారోళ్ళు అరికట్టగలిగారా? చెప్పడంగాదు, చేసిచూపాలి జి. ఓ. జారీచేసి సరిపెట్టుకోకుండా డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిజంగా అరికట్టగలిగితే సంతోషమే!

నెల్లూరు -ఒక పౌరుడు


టౌను బస్సు ఎక్కి చూడరా!

టౌనుసర్వీసులో ప్రయాణమంటే నేడు నరకానికి ప్రయాణమన్న మాట. గుండెలదిరే కుదుపులు, ముదనష్టపు రద్దీ, కండక్టర్ల చీదరింపులు — నరకం అంటే ఎక్కడో వుండదు, నెల్లూరులో జనాభా ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయినా బస్సుల సంఖ్యమాత్రం పెరగడంలేదు, కలెక్టర్లనుంచి టౌనువొదలి వచ్చినవారితో నెల్లూరు నిత్యం కిటకిటలాడుతూంది. సామాన్యపౌరుడికి బుద్ధివుంటే టౌనుబస్సులో ప్రయాణంచెయ్యకూడదను కుంటాడు. సంబంధిత పెద్దమనుషులెవరైనా కోవూరునుండి ఆత్మకూరు బస్టాండు వరకుగాని, ఆత్మకూరు బస్టాండునుండి వెంకటేశ్వరపురం వరకుగాని ప్రయాణంచేస్తే అర్థమవుతుంది ప్రయాణీకుల బాధ. ప్రభుత్వంవారు జారీచేసిన బస్సురూట్లలో చాలాబస్సులు ఖాళీగా, నిరుపయోగంగా పడివున్నాయి. వీటినికూడా నడిపిస్తే ప్రయాణ సౌకర్యం కలుగుతుంది కదా!

నెల్లూరు -పి. కృష్ణారెడ్డి

ముడుపులు కడితే పాపాలుపోతాయా?

మొన్న 7-8-87 తేది "జమీన్ రైతు"లో పినాకినీతీరంలో 'ఎదృష్టానికి కారకులెవరు' అని మీరు వ్రాసిన విషయం చాలా బాగున్నది. మీరు వ్రాసినట్లు



దేవుళ్ళు, దేవతల మహత్తులమీద జనానికి వెర్రి నమ్మకం. కడుపు కాలేవాడికి కాణీ ఇవ్వనివారు లక్షలకు లక్షలు ముడుపులు కట్టి హుండీలలో వేయడమేమిటి? దీంతో చేసిన పాపాలు హరించుకుపోతాయని గుడ్డినమ్మకమా? ఇంత మాంబ భక్తితో బాగుపడేటట్లుంటే అమెకు ఎంతమంది భక్తులులేరు? మాకు తెల్సినంతవరకూ అమె వన్ని హితభక్తులెవ్వరూ బాగుపడలేదు; సరికదా అమెనే నమ్ముకుని ఉద్యోగాలు వదులుకుని దెబ్బతిన్నవారున్నారు. మరీ చదువుకున్నవారు, సంస్కారులకూడా ఇట్లాంటి గుడ్డినమ్మకాలువుండడం హాస్యాస్పదం. మన కృషిలోవుందిగాని దేవతలను నమ్ముకుని సోమరిపోతులైతే ఏం బాగుపడతారు?

నెల్లూరు -కె. వి. ఎన్. రావ్

మరుగుదొడ్లు లేవు

రోజూ కొన్ని వందలమంది జనం నెల్లూరు టౌను పనులమీద వచ్చిపోతుంటారు. టౌనులో పబ్లిక్ లెట్రిన్లు లేనందువల్ల వీరికి చాలా అసౌకర్యంగా

—కొరవ 10 వ పేజీలో

కావలి పౌరులకు కంటి నిండా నిద్రే కరువైంది!

'కావలి' అనే పేరులోనే కావలికాసే తత్వముంది; కానీ కావలి పౌరులకు మాత్రం కొత్తగా 'కావలా' అనేది లేకుండా పోయింది. బహుశా దొంగల కార్యకలాపాలకు విఘ్నం కల్గకుండా 'కావలి' కాయడమే ఇక్కడి కావలాభటుల కర్తవ్యమేమో మరి!

మరీ ఈ మధ్య కాలంలో దొంగలకు ఆధిపత్యమైపోయింది. ఎన్ని చోరీలు జరిగినా, పోలీసుస్టేషన్లో ఎన్నెన్ని సార్లు రిపోర్టుచేసినా, పత్రికలు ఎంత సిగ్గులేని వీధుల్లోపెట్టినా పోలీసులలో చలనం కల్గడంలేదు.

మొన్నటికి మొన్న 20 తేది రాత్రి కొవూరు ఉత్తరంగా ఒక కోళ్లఫారంపై ముసుగు దొంగల ముఠా ఒకటి దాడి చేసింది. కొండారెడ్డి అనే ఈ ఫారం యజమాని తన భార్య అనసూయమ్మతోకలిసి ఆరుబయట నిద్రపోతుండగా 12 గంటల సమయంలో 6 గురు ముసుగు వ్యక్తులు, కత్తులతో వచ్చి కొండారెడ్డిని మంచంమీదే నొక్కిపెట్టారట. ఆయన భార్య మెడలో నగలు పెరుక్కున్నారట. ఈ అలికిడికి ప్రక్కనుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి అడ్డం రాబోతే వారికి కత్తిపోట్లు వేశారట. తర్వాత అందర్నీ బెదిరించి, భయపెట్టి కొండారెడ్డి కుమార్తె మెడలోని తాళిబొట్టు సరడు, కాలిగజ్జెలు ఊడదీసుకున్నారట. కొండారెడ్డికి, మహేంద్రరెడ్డి అనే మరో వ్యక్తికి బలమైన గాయాలు తగిలాయి.

వీరు అక్కడనుంచి పోతూ, రోడ్డుమీద నిలుచునివున్న ఒక లారీడ్రైవర్‌ను కూడా కొట్టారట

అంతకుముందు వెంగళరావు నగర్‌లోని ఒక లెక్చరర్ ఇంట్లో ఇదే ముసుగు దొంగల ముఠా 20 వేలకు పైగా విలువ చేసే సొత్తు దోచుకుపోయింది. ఇన్ని జరుగుతున్నా పోలీసులు చూస్తూవున్నారేగానీ, పట్టుదలగా ప్రయత్నించి [illegible] ఒక్కడ్ని కూడా పట్టుకోలేదు. పాపం వారినని ఏమి లాభం. ఖాకీగుడ్డలేసుకుని పోజులుకొట్టడం తప్ప, అనామకులపై లాఠీలు ఝుళిపించడం తప్ప నేరస్తులను పట్టుకునే నేర్పు వారిలో వుంటేకదా?

జిల్లా వార్తలు

గూడూరు అనియత విద్య

గూడూరులో మూడు అనియత విద్యా బోధన కేంద్రాలు ఏర్పాటు చేశారు: అశోక్‌నగర్ పాటి శ్రీ రాములు పేట, కోనేటిమిట్టలలో వీటిని నెలకొల్పారు. ఆంధ్ర మహిళామండలి మాజీ అధ్యక్షురాలు లక్ష్మీమదనమోహన్ ఆధ్వర్యంలో, గూడూరు సబ్‌కలెక్టరు సతీమణి శ్రీమతి నిర్మలా పీటర్ జ్యోతి వెలిగించారు; మున్సిపల్ ఛైర్మన్ దేవూరి వెన్నావతి పిల్లలకు ఉచితంగా పలకలు పంచారు; గూడూరు ఐ.వో. అనియత విద్య గురించి చెప్పారు; గూడూరు రోటరీక్లబ్ ప్రెసిడెంట్ పి. ఎం. మదనమోహన్ విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

సూళ్ళూరుపేట రోడ్డుకు విక్రమ్ సారాభాయ్ పేరు

సూళ్ళూరుపేట కొత్త బైపాసురోడ్డుకు విక్రమ్ సారాభాయ్ మార్గ్ అని పేరుపెట్టారు: ఇస్రో ఛైర్మన్ డాక్టర్ యు.ఆర్. రావ్ ఈ నామకరణ ఉత్సవాన్ని నిర్వహించారు; టౌన్ అభివృద్ధి ఖర్చులను షార్ ప్రాజెక్టువారు భరించాలని సర్పంచ్ శ్రీ కాళంగి రామగోపాలశెట్టి కోరారు: శ్రీహరికోట రోడ్డు, స్టేట్‌బ్యాంక్ రోడ్డులకు సిమెంటు వెయ్యాలని, డ్రైనేజి వసతి కల్పించాలని అడిగారు.

పల్లిపాడు విద్యార్థులు - నల్లబాడ్జీలు

ఇందుకూరుపేట తాలూకా పల్లిపాడు లోని టీచర్స్‌ట్రైనింగ్ సంస్థ విద్యార్థులు తమ వసతిగృహం విషయం ఎన్నిసార్లు చెప్తూవున్నా ప్రిన్సిపాల్ పట్టించుకోవటం లేదని నిరసనగా నల్లబాడ్జీలు ధరించి క్లాసులకు హాజరైనారు. కోర్సు పూర్తి చెయ్యకుండానే; అర్ధాంతరంగా [illegible]

—కొరవ 10వ పేజీలో

మంచి కుక్కలతో మంచి ప్రదర్శన

పశువుల డాక్టర్లని మా 'కళాపిపాసు' అంటాము; కానీ [illegible] తృష్ణ తీరేందుకు [illegible] పశువులనే ఎందుకుంటాము. ఎంతో దక్షత, సహృదయత్వం లేకుంటే మొన్నటి 'డాగ్‌షో' అంత చక్కగా నిర్వహించలేరు. టౌనుహాల్‌లో 23 తేదీ జరిగిన ప్రదర్శన నెల్లూరులోకూడా ఇన్ని కుక్కలు, ఇంత మేలైనవి వున్నాయని, వుంటాయని ఊహించలేము. వచ్చిన వందలాది కుక్కలలో ప్రదర్శనకు అర్హమైనవి 192 తేలాయట. వాటన్నిటినీ జాతులవారీగా, సైజులవారీగా ప్రదర్శించారు. నెల్లూరు పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ భైరవపూజ, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎ.వై. కృష్ణ రిబ్బను కత్తిరింపులతో ప్రదర్శన ప్రారంభమైంది.

పోమరేనియన్, అల్సేషియన్, జర్మన్ షెపర్డ్, డాబర్‌మాన్, పామరేనియన్, పోలంగి జాతులను విడివిడిగా ప్రత్యేక స్టాల్స్‌లో వుంచి ప్రదర్శించారు.

జిల్లాకలెక్టర్ శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కర్, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి వంటి పెద్దలతోసహా, దాదాపు 50 వేల మంది ఈ ప్రదర్శనను తిలకించారని అంచనా. చెప్పిన మాటవినే కుక్కలతో జరిగిన ప్రదర్శనకైతే జనం గుంపులు గుంపులుగా గుమిగూడారు. [illegible] డాక్టర్ పి. వాసారెడ్డి, డాక్టర్ ఎ.వై. కృష్ణ [illegible]

డాగ్ షో

[illegible]క్టరు, జిల్లాజడ్జి శ్రీ రంగారావు తదితరులు పాల్గొన్న సభలో బహుమతి ప్రదానం చేశారు. బహుమతులు పొందిన యజమానులు వీరు-

జర్మన్‌షెపర్డ్ (మగ) శ్రీ ప్రసాదరావు; ఆడ- శ్రీ జె. వెంకటేశ్వర్లు; డాబర్‌మన్ (రెండు)- శ్రీ కార్తికేయన్; మగ- [illegible] శ్రీ [illegible]; పామరేనియన్ (మగ)- శ్రీ కె. వి. నరేష్; [illegible]; పోలంగి: శ్రీ పి. గోపాలరెడ్డి.

—కొరవ 10వ పేజీలో

నెల్లూరు లుచ్చాటిల్లో
విమర్శకుడు

రెవిన్యూ మంత్రి

రెవిన్యూమంత్రి శ్రీ [illegible]రెడ్డి [illegible] 30 తేదీ [illegible] నెల్లూరు వస్తున్నారు. [illegible] కార్యక్రమంలో పాల్గొంటారు.

పాఠశాలలో [illegible] వీళ్ళు [illegible] చేసిందేమిటి?

నీళ్లమంత్రి

పొలాలకు నీళ్లకోసమే. మధ్యతరహా నీటిపారుదల మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి కూడా 30 తేదీ వస్తున్నారు.

రామకృష్ణారెడ్డిపై లోకాయుక్త

సర్వేపల్లి ఎమ్మెల్యే శ్రీ ఈదూరు రామకృష్ణారెడ్డి, ఆయన సోదరులపై లోకాయుక్త [illegible] పైవార్త రామకృష్ణారెడ్డి [illegible] పెద్ద మొత్తాలలో [illegible] చేస్తున్నారని ఫిర్యాదు అందిందట.

రామకృష్ణారెడ్డి దగ్గర ఏముంది దొరకడానికి? దర్యాప్తు చేయడానికి?

గ్రామాధికారులు - ప్రభుత్వ మోసం

అర్హతకలిగిన గ్రామాధికారులందరికీ ఉద్యోగాలు ఇవ్వమని సుప్రీంకోర్టు [illegible] దాన్ని వక్రీకరించి 4800 పోష్టులు మాత్రమే భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం [illegible] జారీ చేసిందట. ఇంతకంటే మోసం వేరేమి వుంటదని గోల చేస్తున్నారు గ్రామాధికారుల సంఘ [illegible] శ్రీ దేవళ్ళ దశరథరామిరెడ్డి.

ఈ రోడ్లకు [illegible]?

సినిచిత్రాలు

ఈ మధ్య [illegible] థియేటర్లు [illegible] సిగ్గు చిత్రాలను [illegible] ప్రదర్శిస్తున్నారు [illegible] శృంగారపు [illegible] పత్రికలో [illegible] దర్శనమిస్తున్నాయి.

ఇటువంటి [illegible] పోరాలను [illegible] కాదు. [illegible] ప్రజాసంస్థలే! [illegible] అనే విద్యార్థి సంస్థ [illegible] నిరసన ప్రదర్శన [illegible] కూడా! [illegible] హోట్సమ్ముందు [illegible] గితేనే యువ [illegible]!

టౌన్‌లో కలరా

నాయుడుపేట వంటి ప్రాంతాలలో [illegible] పుండిన [illegible] వ్యాధి నెల్లూరు టౌన్‌లో విస్తరించినట్లు [illegible]. మునిసిపల్ అధికార్లు, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా వుండాలి!

జీతాలు లేవు

మండలాలలో పనిచేసే పంచాయతీ [illegible] ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు లేవట. ప్రభుత్వంనుంచి నిధులు రాకపోవడమే కారణమంటారు.

ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేనంతగా దివాలాతీసిందా రామరాజ్యం?

నష్టపరిహారం

మాజీ గ్రామాధికారులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. గ్రామాధికారులు [illegible] దగ్గరకు పోయి డబ్బు దండుకోవచ్చు.

సొసైటీ అప్పులు

సింగిల్ విండో సొసైటీలు వెంటనే అప్పు ప్రతిపాదనలు పెట్టాలని వ్యాంకు

28 తేది రంగనాయకుల [illegible] ఒక పౌరుష పిల్లను ఒడిలో పెట్టుకుని కలెక్టరు శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కర్

[illegible] శ్రీ [illegible]రెడ్డి చంద్రమోహనరెడ్డి కోరుతున్నారు. సెప్టెంబరు 30 తేది లోగా [illegible] పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించుకొని వున్నారట

ప్రియుడ్ని చంపిన పదహారేళ్ల ప్రేయసి

నెల్లూరు [illegible]లోని [illegible] చెందిన అమీనాబి (16) అనే యువతి 19 తేది రాత్రి తన తల్లి, అమె [illegible] కలిసి- తన ప్రియుడు [illegible] వెంకటేశ్వర్లును (18) కత్తితో పొడిచి చంపిందట

వెంకటేశ్వర్లు, అమీనాబి చాలాకాలం నుంచి 'ప్రేమించు'కుంటున్నారట. ఇది ఆమె తల్లికి ఇష్టంలేదు. అందువల్ల కూతురు [illegible] 19 తేది రాత్రి వెంకటేశ్వర్లును వాములదొడ్డి అనే మరుగు [illegible] పిలిపించిందట పాపం వెంకటేశ్వర్లు [illegible] కూడా [illegible] అమీనాబిని కౌగలించుకోబోయాడట వెంటనే ఆమె చేతిలోని కత్తితో [illegible] పొడిచిందట ఈలోగా వెనుకనుంచి ఆమె తల్లి [illegible] అనే

—కొరకు 7 వ పేజీలో

జిల్లా పరిషత్‌లో లక్షల స్వాహా?

మహర్దశ

(మొదటిపేజీ తరువాత)

(6 వ పేజీ తరువాత)

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టపైన	1.0 అ.
కలిగిరి రిజర్వాయరు	20 0 అ.
సర్వేపల్లి ,,	3 1 అ.
నెల్లూరుచెరువు	12.1 అ.
జాఫర్‌సాహెబ్	488 మి.
సర్వేపల్లి	1347 ,,

షాపులు అమ్మకము

బాలాజీ లాటరీ ఏజెన్సీ

In the Court of the Subordinate Judge of Gudur.

E. P. No. 21 of 1984 in N. O. S. No. 115 of 1970

M/s. Associated Mica Exports, Gudur,
Through Partners, D. Bhaskara Reddy,
D. Suseelamma. -Decree holders.
Magunta Kodandarami Reddy-Judgement debtor

AUCTION NOTICE

పై నంబరులో ఆ పి. యందలి జె డి, నుండి డిక్రీదారు రాబట్టుకొనుటకు గాను వదరు జె. డి. తాలూకు ఆస్తులను పై కోర్టుయందు 7-9-1987 తేదీన పగలు 10-30 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును.

SCHEDULE

Nellore District Registration, Gudur Sub-District Registration, Property situated in village of Thummala Talupuru :-

Sl. No.	S No.	Extent Ac.	Classification	D.Hr. value	Amin value	Upset prise value
A	228/1A	6-53	Dry	12000/-	21240/-	12000/-
	228/1B	2-30	Dry	4000/-	7900/-	4000l-
	245/1	0-85	Dry	1500\-	2975/-	1500/-
B	104	8-64				
	105/1	2-60	Dry	2500/-	900/-	750/-
	105/2	1-12				

N. B : 1/3rd share of J. Dr. i. e , Ac. 3-45 cents alone brought to sale. This property is joint family property.

Sl. No.	S No.	Extent Ac.	Classification	D.Hr. value	Amin value	Upset prise value
	107/1	2-88	Dry	2680/-	5500/-	2500/-
	109	2-75				
	110	1-06	Dry	9240/-	4620/-	2750l-
	111	3.14				

N. B : 1/3rd share of J. Dr. i. e., Ac. 2-31 alone brought to sale. Immovable property belonging to the J. Dr. situated in Nellore District Registration, Rapur Sub-District and in the village of Ananthamadugu compromised in :

Sl. No.	S No.	Extent Ac.	Classification	D.Hr. value	Amin value	Upset prise value
	64	15-45	Dry	50000/-	30900/-	20000/-
	63	71-71	Dry	70000/-	43420/-	20000/-
	65	15-63	Dry	60000/-	30620/-	21000/-

The D. Hrs- seeking a sale of the lease hold interest in these lands being brought to sale in execution of the Decree :-

Sale on 7-9-87

—N. S. NATARAJAN,
Advocate for the D.Hr. Gudur.

IN THE COURT OF THE DISTRICT JUDGE, NELLORE

A. S. No. 29/87

O. S. 285/81

IV Addl. Dt. Munisif, Nellore.

Between:

M/s Munaga Venkataramanaiah, By Managing Partner, M. Vankataramanaiah, 2) M. Ramalingaiah, 3) M. Hanumantha Rao, Partners:

Appellants/Plaintiffs

Versus

1. Sura Sunkaiah, 2. R. Subba Rao.

Respondents/Defendants

To,

1. Sri Sura Sunkaiah Trader, Gandhi Bazaar, Old Town, Ananthapur.
2) Sri R. Subba Rao, Broker, Door No. 22/77 A. C.. Nagar, Nellore-2.

Sir,

Please take notice that the Appellants herein have filed the above appeal against the Judgement and Decree dated 30-1-87 of the IV Addl. District Munisif Nellore in the above suit and that the same is posted for your notice at 10-30 A. M. on 2-9-'87: In case of default of appearance the matter will be decided ex-parte.

-Alladi Suryanarayanaiah
Advocate for Appellants.

మునిసిపల్ సమావేశం

(4 వ పేజి తరువాయి)

[illegible] ఈయన పేరిట [illegible] 20 లక్షల రూపాయల [illegible] ఎక్కడివని ఆవేశంగా అడిగారు.

[illegible] శ్రీ [illegible] రమేష్‌రెడ్డి [illegible]

[illegible]

[illegible]

[illegible]

సహన విమర్శించారు. ★

నెల్లూరు సంగతులు

(4 వ పేజి తరువాయి)

నేతాజి స్పోర్ట్స్ క్లబ్ పోటీలు

నేతాజీ స్పోర్ట్స్ క్లబ్ వచ్చేనెల 4 నుండి 6 వరకు [illegible] స్మారక క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తుంది. జిల్లాస్థాయిలో సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయట శ్రీ జి. విజయకుమార్, మెక్లిన్స్ క్లబ్, [illegible] ఎదురుగా, నెల్లూరు చిరునామాకు వ్రాసి వివరాలు తెలుసుకోండి

జూనియర్ లెక్చరర్లు

నెల్లూరు జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులుగా [illegible] కార్యదర్శిగా శ్రీ ఎల్. [illegible] కోశాధికారిగా శ్రీ [illegible] రాష్ట్ర మండలి సభ్యులుగా శ్రీ సి. జయరామిరెడ్డి, శ్రీమతి ఎల్. [illegible] ఎన్నికైనారు.

నేత్ర శిబిరం

[illegible]

[illegible]

పుష్కరాత్రి

31 తేది సోమవారం సాయంత్రం 6-30 గంటలకు పుష్కరాత్రి ప్రారంభం.

ఆగస్టు తిథులు

29 శని	పంచమి	రా.	7-58 గం.వ
30 ఆది	షష్టి	సా.	6-58 ..
31 సోమ	సప్తమి	సా.	5-40 ..

సెప్టెంబరు తిథులు

1 మంగళ	అష్టమి	సా.	4-00 ..
2 బుధ	నవమి	సా.	2-14 ..
3 గురు	దశమి	మ.	11-54 ..
4 శుక్ర	ఏకాదశి	ఉ.	9-34 ..

—[illegible] శ్రీనివాసులు

"ఆహుతి"లో రాజశేఖర్, జీవిత

అందమైన సాలెగూడు లోకం- అర్రులుచాస్తే పతనం ఖాయం!

చిత్రసీమ ఒక విచిత్ర సీమ; ఇదొక రంగులకల, రంగులవల, ఎక్కడ అదృష్టం ఎవరిని అందలం ఎక్కిస్తుందో, దుర దృష్టం ఎవరిని అధఃపాతాళానికి అణిచి వేస్తుందో ఎవరూ ఊహించలేరు; జోస్యం చెప్పలేరు. వెండి తెరను నమ్ముకుని కొందరు కోట్లకు పడగలెత్తుకుంటే; వెండి తెర వ్యామోహంతో పడి; దివాళాతీసినట్లు కలకాలా తిరుగుతూ, కడుపు కూటికోసం గతిలేక, దౌర్భాగ్యపు జీవితం గడుపు తున్న నిర్భాగ్యులు ఎందరో.

ఒక్క క్లోజప్ షాట్ కోసం; ఒక్క మేకప్ టచ్ కోసం; చివరికి ఒకేఒక్క

చిత్రసీమ చెత్త తొట్టిలో అణగారి పోతున్న 'ఎక్స్ట్రా'ల వెతలు, కథలు!

డైలాగ్ బిట్ కోసంకూడా పడరానిపాట్లు పడుతున్న ఇక ఎక్స్ట్రాల కథలు వినే వారు వుండరు లేరుగానీ; అవి సినిమా కథ లను మించిపోయి; సిల్వర్ జూబ్లీ ఆడ వేసుకుంటాయి. ఒక మగ ఎక్స్ట్రాల కథలుకూడా ఇందుకు భిన్నంగా లేవు. రోజుకు ఐదుడు రూపాయల కిరాయి కోసం హీరోలచేత చావుదెబ్బలు తింటూ, ఆ దారుణ మైన అవమానం, మూగగా భరిస్తూ మద్రాసు పేవ్‌మెంట్లపై కలదాడు ఉనే "హీరో"లు ఎక్కడ కోకొల్లలు. అదృష్టం వరించిందా వీరే హీరోలు. అదృష్టం వంచించిందా జీరోలు.

అయినా ఆ వలయంనుండి వీరు బయటపడలేరు. ఏనాటికైనా వెండితెరను

—కొరప 11వ పేజీలో

మళ్లీ స్లంప్ ముంచుకొస్తూంది!

ఈ మధ్య తెలుగు సినీమారంగంలో మునె న్నడూ లేని ఏని ఎరగని రీతిలో స్లంప్ వచ్చింది. నిర్మాతలు నానా యాత నలు పడ్డారు. అన్నపూర్ణమంటి తేరుకోడానికి నిర్మాతలందరూ కలిసి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కాని వాటిని చిన్న పరి వటులూ, సాంకేతిక నిపుణులకు మాత్రమే వర్తింపజేసున్నారు. పెద్ద హీరోల కాల్షీట్లకోసం మళ్ళీ రేట్లు పెంచేసి పాత పద్ధతులనే అవలంబిస్తున్నారు. పరిస్థితి కాస్త మెరుగవుతోందని అనిపింత దంతోటాలా మంది నిర్మాతలు ఆ నిర్ణ యాలను గాలికి వదిలేస్తున్నారు. మళ్ళీ

మద్రాసు వార్తలు

ఒకేరోజు రెండు మూడు చిత్రాల చొప్పున విడుదలవుతున్నాయి. ఇలా విడుదల వడంవల్ల ఏ ఒక్కరికి సంతృప్తికరమైన ఫలితం లభించడంలేదు. ఇద్దరు ముగ్గురు అగ్ర హీరోల చిత్రాలు తప్ప ఇతర చిత్రాలను కొనుగోలుచేయడానికి కొను గోలుదారులెవరూ ముందుకి రాకపోయినా తిరిగి చిత్ర నిర్మాణపు జోరుమాత్రం పెరిగింది. అందేత, ఈ సంవత్సరాంతం లోగా మళ్ళీ 'స్లంప్' విషమ పరిస్థితి నెలకొనక తప్పదు.

రిజిస్టరయిన కొత్తచిత్రాల పేర్లు

శాంతిచిత్ర "కారవాంట", ఉషా కిరణ్ మూవీస్ "అమ్మ", ఆర్. ఆర్. ఆర్ట్ మూవీస్ "బాలరాజు", ఆర్. కె. ఆర్ట్ ఫిలిమ్స్ "ధర్మరక్షణ", శ్యామ్ క్రియేషన్స్ "డిటెక్టివ్ మందరం", శ్రీ ఉషా ఆర్ట్ ప్రొడక్షన్స్ "గురుదక్షిణ", ఉదయకమల్ పిక్చర్స్ "మహామాయ" తారక ప్రభు ఫిలిమ్స్ "ఓ తెలుగింటి ఆడబిడ్డ", హనుమాన్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "పెళ్లికాని ఆల్లాడు", శ్రీ అన్నపూర్ణా ఇంటర్నేషనల్ "రేపు", వెన్నెలా క్రియేషన్స్ "సంసారంలో ఒక దీపం", దీప్తి ఇంటర్నేషనల్ 'పెళ్ళిదరంగం'.

పి. చంద్రశేఖరరెడ్డి చిత్రాలు

నెల్లూరీయుడు పి. చంద్రశేఖరరెడ్డి డైరెక్ట్ చేసిన "అత్తగారూ జిందాబాద్" చిత్రం సెప్టెంబర్‌లో, ఆ తర్వాత "రాకీ" విడుదలవుతాయి. "ముద్దుబిడ్డ" తయారీలో ఉంది. కృష్ణ హీరోగా ఎస్.పి.వెంకన్న బాబు నిర్మించే చిత్రం, పూసల నాటకం "మంచువాలోగిలి" ఆధారంగా పద్మాలయా వారి చిత్రం, రమేష్ హీరోగా ఆర్తి ఇంటర్నేషనల్ చిత్రం, శోభన్‌బాబుతో ఒక చిత్రం జాలాది రచన "మూగరాళ్లు" తర్వాత వచ్చే సంవత్సరం "ఏరువాక" చిత్రాలు పి.చంద్రశేఖరరెడ్డి డైరెక్షన్‌లో తెరకెక్కుతాయి.

రామోజీరావు చిత్రాలు

చక్కని కథను ఎన్నుకుని, పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధంచేసుకుని, ప్రణాళికా బద్ధంగా చిత్రాలను నిర్మిస్తున్న బహు కొద్దిమందిలో 'ఈనాడు' రామోజీరావు ఒకరు. ఈయనిప్పుడు ఉషాకిరణ్ మూవీస్ సంస్థద్వారా రెండు చిత్రాలు నిర్మిస్తున్నారు.

అందులో "చందమామరావే" చిత్రం

—కొరప 11వ పేజీలో

పిద్దె ఇల్లు అమ్మబడును

నెల్లూరు, బ్రుంతరోడ్డు, [illegible] పడమరగా [illegible] వీధిలో డోర్ నెంబరు 13/293 గల సుమారు 22 అంకణముల స్థలములో 13 అంకణములు కట్టుబడిగల పిద్దె ఇల్లు అమ్మబడును. వివరములకు అదే ఇంటిలోగాని డోర్ 13/340 గుంటూరు [illegible] గారి ఇంటిలోగాని సంప్రదించవలెను.

-గుంటూరు సుబ్రహ్మణ్యం

ప్రకటన

నెల్లూరు, ఉస్మాన్ సాహెబ్ పేట కాపురస్తుడైన నేను 24-11-82 తేది వేమూరు సదాశివమూర్తి పేరిట వ్రాసిన [illegible] లెటర్ ను 4-8-87 తేది నుండి రద్దుచేసినాను.

వేమూరు రామమూర్తి
[illegible] సెంటర్, పులిం నగర్,
బాలాజీనగర్ - నెల్లూరు-2

ప్రకటన

నెల్లూరు రూరల్ మండలం, కోడూరు పాడు గ్రామములో లేటు కోడూరు రమణారెడ్డిగార్కి స నెం 440లో సుమారు 80 సెం స్థలమున్నది దానిలో మాకు హక్కు అనుభవము యున్నవి. దానిని మా తండ్రి సుబ్బారెడ్డి అక్రమంగా అమ్మజూపుచున్నారు. వారికి హక్కు లేదు ఎవ్వరూ దానిని కొనరాదు, అట్లు కొన్న యెడల మేము తీసుకొనబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

హద్దులు: తూ, లేటు సుధాకర్ రెడ్డి భూమి ద) కోడూరు చంద్రశేఖరరెడ్డి స్థలం ఉ) బాట, ప) డొంక.

ఇట్లు,
కె. హజరత్ రెడ్డి
కె. హరిప్రసాద్ రెడ్డి

నెల్లూరుజిల్లా 1వ అదనపు మున్సిఫ్ వారి కోర్టులో

O. S. 326/86

[illegible] వెంకటకృష్ణారెడ్డి -వాది

Vs

1 [illegible]
2 [illegible] -ప్రతివాదులు

పై కనబరచిన [illegible] కోర్టువారు [illegible] జారీ [illegible] ప్రతివాదులు కోర్టునందు హాజరగుటకు 7-9-87 తేదిన వాయిదా [illegible] ఉదయం 10-30 గంటలకు కోర్టు వారి [illegible] హాజరై సమాధానము చెప్పకో[illegible] అట్లు హాజరుకాని పక్షమున [illegible] తీర్మానము చేయబడును.

-కె. [illegible]రెడ్డి,
వాది తరఫు అడ్వకేటు.

జిల్లా వార్తలు

(6 వ పేజి తరువాత)

తంపడం [illegible] విద్యార్థుల ఆరోపణ.

మైపాడు స్వాతంత్ర్యం

స్వాతంత్ర్యదినాన మైపాడు మండల ప్ర. ప. ప్రాథమికపాఠశాలలలో సర్పంచ్ శ్రీ [illegible] కృష్ణారెడ్డి జెండా ఎగరేశారు; ఆటలలో గెలిచిన పిల్లలకు బహుమతులిచ్చారు. శ్రీ [illegible] రామలింగారెడ్డి తన కుమారుడు స్వర్గీయ వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ప్రతిఏడూ ఇచ్చే బహుమతిని ఈ ఏడాది 5 తరగతి విద్యార్థి [illegible] శ్రీనివాసులుకు అందజేశారు.

కావలి క్రీడలు

స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా ఫీల్డ్ పబ్లిసిటీశాఖ కావలి మండలస్థాయి గ్రామీణ క్రీడల పోటీలు నిర్వహించింది. కబాడి పోటీలో ఎ. బి. ఎం. హైస్కూలు (సీనియర్స్) [illegible] హైస్కూలు (జూనియర్స్) గెలుపొందారు. బాలికల ఖోఖో పోటీలో తుమ్మలపెంట ఆశ్రమ పాఠశాల బాలికలు సీనియర్స్, జూనియర్స్ రెండు విభాగాలలోనూ విజయం సాధించారు. డి. ఎస్. పి. శ్రీ [illegible] విజేతలకు బహుమతులు అందించారు. డివిజనల్ పి. ఆర్. ఓ. శ్రీరామమూర్తి ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీ ప్రసాద్ ప్రసంగించారు.

కావలికి కొత్త సి. ఐ.

కావలి సర్కిల్ ఇన్ స్పెక్టరుగా శ్రీ వై. మార్కండేయులు ఇటీవల ఛార్జి తీసుకున్నారు; ఈయన గురజాల నుండి వచ్చారు; గుడివాడ నివాసి; యువకుడు; ఉత్సాహవంతుడు; ప్రజలకు రక్షణ కల్పించాలన్న తపన ఆయన మాటల్లో కన్పిస్తూంది; ఆయన ఆకాంక్ష ఆచరణలో పెట్టాలని మా ఆకాంక్ష.

బోర్ వెల్స్ ఎక్కువైతే ముందుముందు నీళ్లుండవు!

ముందూవెనకా ఆలోచన లేకుండా బోర్ వెల్స్ వేసి, సంవత్సరానికి నాలుగైదు పంటలు పండించవచ్చుగాని, భవిష్యత్తులో చుక్క నీరు మిగలకుండాపోతుందని పరిసరాల పరిరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. మల్లికార్జున అంటున్నారు. భూగర్భ జలాలను జాతీయ సంపదగా ప్రకటించాలని; నీటి వినియోగాన్ని క్రమబద్ధం చెయ్యాలని; అడవులు నరికివేయకుండా కట్టుదిట్టం చెయ్యాలనికూడా ఆయన వివరించారు: స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా ముత్తుకూరు [illegible] గురుకుల పాఠశాలలో ఫీల్డ్ పబ్లిసిటీవారి కార్యక్రమంలో చెప్పినమాటలివి; వాతావరణ కాలుష్యంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజయమ్మ మహాలక్ష్మి, సరస్వతి బహుమతులు పొందారు. ఆటల పోటీలో గెలిచినవారికి మండలాభివృద్ధి అధికారి బహుమతులిచ్చారు. ★

ఆ [illegible] గుర్తించి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార కేంద్రాల్లో పత్రికలు [illegible] ఏర్పాటుచేయాలి; వాటికి నిటిపారుదల్యం కల్పించి; [illegible] వుండేటట్లు చూడాలి.

చెన్నూరు -పానుగంటి శ్రీరాములు

దానిమ్మకంటే వేరుశనగ మేలు

ఇటీవల మీ పత్రికలో మీరు ప్రచురించిన "దానిమ్మ మెట్టరైతుల పాలిట ధనలక్ష్మి" వ్యాసం చదివాను, బాగుంది. కాని ఈ ప్రాంతంలో సాగుచేసుకొనేది దానిమ్మ పండదు. చవిటి నేలల్లో, మాగాణి భూముల్లో, నీళ్లు ఎక్కువైనా 'వేరుశనగ' సాగుచేస్తే దిగుబడి బాగా వస్తుంది పైగా పెట్టిన ఖర్చుతక్కువ, ఆదాయం జాస్తి. నేను ఇటీవల ఖరీఫ్ లో, చవిటిమట్టిలో ఒక సెంటు భూమిలో వేరుశనగ వేశాను. దిగుబడి బాగా వచ్చింది. అందుచేత జనవరి, ఫిబ్రవరి నెలల్లో రెండవపంటకు వరికి బదులు వేరుశనగ వెయ్యటం రైతులకు లాభసాటి. వేరుశనగ పెంపకం, మేలురకం విత్తనాల గురించి మీ పత్రికలో వివరాలు వ్రాయండి.

-కె. వి. నాగేశ్వరరావు
వార్డురాజుపాలెం

దేశం అంతా కుంభకోణాల మయం!

కేంద్రంలోచూస్తే బోఫోర్స్ ఫెయిర్ ఫాక్స్ కుంభకోణాలు, రాష్ట్రంలో గడ్డి అన్నారం, సారాయం కుంభకోణాలు, ఒకప్రక్క స్విస్ బ్యాంకుల్లో కోట్లకొలది భారతీయుల డబ్బు రాష్ట్రంలో పోలీసు కేసుల్లోవున్న వ్యక్తులకు మంత్రి పదవులు: ఇది దేశంలో పరిస్థితి. బయట రాష్ట్రాల పరిస్థితి కూడా ఏమీ బాగాలేదు. పంజాబ్ సమస్య రావణకాష్ఠ సదృశంగానే వుంది. నాయకులు పరస్పర ఆరోపణలతో [illegible] సంధించుకొంటున్నారు. నువ్వు 20 కోట్లు తిన్నావంటే నువ్వు 50 కోట్లు తిన్నావని తిట్లభాగోతం; కేంద్రంలో వంశపారంపర్య పాలన అని రాష్ట్రాలవాళ్ళంటే, రాష్ట్రాల్లో అల్లుళ్ళకు అధికారం అప్పజెప్పటం మాటేమిటని కేంద్రనాయకులు అడుగుతున్నారు. నువ్వు రాజీనామా చేస్తావా? అంటే నువ్వు తరవి దిగిపోతావా అని కాట్లాడుకుంటున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యంలో ప్రజలగోడు పట్టించుకునేది ఎవరు? ఎవరికి మొరపెట్టుకోవాలి? నాయకులు బంధుపులకు పదవులు కట్టబెట్టడంలో హడావిడిగా వున్నారు; అధికారులు కిక్కురయ్యకుండా పిల్లినంత రెండు చేతులా జపురుకోవాలనే తాపత్రయంలో తలమునకలుగా వున్నారు ఇంక ఈదేశం బాగుపడేదెట్లా? ప్రజలగోడు పట్టించుకునేది ఎవ్వరు? మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు మంచిరోజులు ఎప్పుడు వస్తాయి?

గూడూరు -యల్లశిరి కృష్ణారెడ్డి

ఆయన పదవినుండి తొలగిపోయినా, ఆయన చేసిన తప్పులను పరిశీలించేందుకు వుండేవి [illegible] సభ్యులు విజ్ఞాపనకు ఈ కమిటీ దాతా[illegible] త్రి కమే [illegible] పైన ఏడుగురు సభ్యులతో ఒక విచారణ సంఘం నియమించింది. వారు [illegible], ప్రిన్సిపల్ శ్రీ వి. [illegible] చేసిన ఆరోపణలు [illegible]. ఆయన్ను [illegible] నమర్పించారు.

కాలేజి నిధులు, భవనాల నిధులు కొన్ని లక్షలరూపాయల మేరకు దుర్వినియోగంచేశాడని ఈ కమిటీ ఆరోపిస్తూంది. ఇంకా అనేక అవకతవకలు, అవి నీతి పనులు జరిగినట్లు కమిటీ భావిస్తూంది. ఒక్క [illegible] లక్షల స్వాహా జరిగిందని [illegible] అనుమానం కాలేజి భవనం [illegible] కూలిపోయే స్థితిలోవుందని, లక్షలు ఖర్చుపెట్టి బిల్డింగును ఈ దౌర్భాగ్య పరిస్థితికెందుకు తెచ్చారని కమిటీ ప్రశ్నిస్తూంది.

సర్వోదయ కాలేజిలో అవినీతి ఆరోపణలు ఈనాటివికావు. ఎన్నేళ్ళనుంచో వానుతున్నవే. ఇప్పటికైనా సి. సి. సుబ్బారాయుడు తప్పుకోవడం ఒక శుభ పరిణామం కాలేజి అభివృద్ధికి ఆయన కృషి అభినందించి తీరవలసిందే కానీ, అందరూ వద్దంటున్నప్పుడు, పదవిచూసి పట్టుకొని వ్రేలాడటం మూర్ఖత్వంకదా!

కొత్త కరస్పాండెంట్ నియామకం 10, 15 రోజులలో జరిగిపోతుందట. జరిగిన తప్పులు వెలికితీయడంకంటే, ఇకముందు తప్పుల జరగకుండా చూడడంపైనే అధిక శ్రద్ధ కేంద్రీకరించడం కాలేజి శ్రేయస్సుకు అవసరం ★

తరంగాలు

(2 వ పేజి తరువా)

శివశంకరే శరణ్యమా?

'నంబర్టు' నెత్తి, నోరు బాదుకున్నా ముఖ్యమంత్రి మనసు కరగలేదు: అన్నను, అనుంగు చెలికాడ్ని పార్టీలోకి తిరిగి చేర్చుకోలేదు- ఆయన మాటలు నమ్ముకుని ఇటు చంద్రశేఖరరెడ్డి, అటు గంగాధర్ ఇద్దరూ బోల్తాపడిపోయారు.

ఎజెన్సీ విషయంలో దిగులు లేదు-పగలు క్రిందపడి, రాత్రి పైనబడి, ప్రక్క రోజు ప్రక్క [illegible] దూరంగా ప్రజల ముందునుండి [illegible] కనిపిస్తున్నారు, [illegible] వారు గొంతుకనాడు [illegible] గంగాధర్ [illegible] చూస్తే [illegible] వార విలువలు [illegible] వెరోక [illegible] మా పాటలోలాగా [illegible] పి [illegible] హైదరాబాదు, నెల్లూరుకు మధ్య [illegible], మంత్రిగారి మాటకేసులలో [illegible] లక్ష్మయ్య [illegible] కూడా చేరవేసి [illegible] ప్రత్యేకంగా [illegible] చేస్తే, [illegible] మంత్రిమోహనం 'నంబర్టు' స్థానం [illegible] తవచేసని తనతో [illegible] మురిసిపోతున్నాడు [illegible] నమ్ముకున్న గంగాధర్ మాత్రం [illegible] ఏదుల పట్టుకుని తిరుగుతున్నాడు

రాజకీయాలలో [illegible] ఆది పరపతిమీద [illegible] ఎంత కాలం [illegible] విస్తూ [illegible] అందులోనూ గంగాధర్ కు గండిపేట దేవిడిలోకి దూరడానికి [illegible]తో పాటు ధిల్లీదర్బారు [illegible] గొందులూ తెల్సు అందువల్లే అతను శివశంకర్ శరణుజొచ్చారని మంత్రిపై ఆశలు వదలిపెట్టేశారని [illegible] వర్తమానం.

గంగాధర్ సంగతివరే- [illegible] మాటో?

దోలేంద్ర

డాగ్ షో

(5 వ పేజి తరువా)

కుక్కలమీద జరిపిన వ్యాసాలపోటీలో విఆర్ హైస్కూలుకుచెందిన వై నాగరాజు, గిరికుమార్ బహుమతులు గెల్చుకున్నారు.

కలెక్టర్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా. [illegible]రెడ్డి, నెల్లూరు పశుసంపద రక్షణశాఖ జాయింట్ డైరెక్టర్ యం. వై. ఎల్. నరసింహరావు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మురు గప్పశెట్టి, డాక్టర్ ఎం. జి. శ్రీనివాసులు ఈ ప్రదర్శనకు ప్రేరకులు, కారకులు, నెల్లూరు జనారణ్యంలో జంతుప్రేమను పెంచడానికి, కుక్కల విలువను గుర్తించడానికి వీరు చేసిన ప్రయత్నం ప్రశంసార్హమైనది ★

సర్వోదయ

(2 వ పేజి తరువా)

నామాదేయకున్నా, చేయించాలనే నిర్ణయం తీసుకునే సభ్యులు సమావేశమైనట్లు తెలిసింది. సమావేశంలో ఆ ప్రకారం ఒక తీర్మానంకూడా ప్రతిపాదించారట. కానీ సిసిఎస్ తెలివిగా తప్పుకున్నారు.

జనవాణి

(3 వ పేజి తరువా)

వుంది నెల్లూరు మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల వ్యాపారానికి మూలకారణం ఈ పత్రి ప్రజలే! మున్సిపల్ రెవిన్యూకు తరోడంగా కోట్ల వుకున్నది వీరే, ఇప్పటివరకూ ఏ మున్సిపల్ అధికార్లూ వీరి ఆకాశర్యం గురించి ఆలోచించిన పాపాన పోలేదు, కనీసం ఇప్పుడున్న అధికార్లయినా ఈ

చిత్రకథలో చరిత్ర కొంచెమే అయినా చిత్రీకరణతో సమ్మోహితులను చేశారు!

విశ్వనాథ నాయకుడు

[illegible]

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible]

చిత్రలోకం

(9 వ పేజీ తరువాయి)

[illegible]

-జంధ్యాల భారతి

సినిమా

(9 వ పేజీ తరువాయి)

[illegible]

[illegible] ★

కర్నూలు ప్రిన్సిపల్ సబ్ జడ్జి కోర్టు, కర్నూలు

ఒ.స్. సి. 71/87

సిండికేటు బ్యాంకు, కర్నూలు మెయిన్ బ్రాంచి -వాది

Vs.

1. హుసేనయ్య (S/o హుసేనప్ప) నెం. 98 [illegible] కర్నూలు టౌ.
2. బి. రామన్న (S/o నరారన్న) 44/71-ఎ [illegible] కర్నూలు

-ప్రతివాదులు

1, 2 ప్రతివాదులకు నోటీసు

దావా మొత్తం రు 1634.95 రాబట్టుకొనుటకు పై దావా దాఖలు చేయబడి 7-9-87 తేదీకి వాయిదా వేయబడినది. వాయిదాకు హాజరై ఆ కేసు తెలుపుకొననిచో దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

యస్. శ్రీనివాసాచార్ వాది తరపు అడ్వకేటు

నెల్లూరు జిల్లాజడ్జివారి కోర్టులో

O. P. No. 182/87

యస్ వెంకటేశ్వర్లు -పిటిషనరు

Vs

1. పి. [illegible]

To,

1, పి. [illegible] S/o [illegible] ఖాన్, [illegible] 16/260 [illegible] నెల్లూరు అనువారికి -

[illegible]

-యస్. వి. సుబ్రహ్మణ్యం, పిటిషనరు తరపు అడ్వకేటు

నెల్లూరు Iవ అదనపు జిల్లా మునసబు కోర్టులో

E. P. No. 148 of 78

O. S. No. 375 of 66

[illegible] -డి హో.

గుమ్మడి సుబ్బమ్మ -జె డి.

ఈ నంబరు డిక్రీ బాకీగాను జె డి. [illegible] ఈ క్రింది షెడ్యూలు [illegible] భూమి పై కోర్టువారి యొకట 1-9-87 తేది బహిరంగముగా వేలం వేయబడును.

- షెడ్యూలు -

నెల్లూరు [illegible] సర్వేపల్లి గ్రామములో పట్టా నం 19 సర్వే నం 473/బి. మొత్తం య. 1-70 [illegible] య. 1-60 [illegible] 0.607 [illegible]

[illegible]

వి.హో. విలువ : రు. 2500/-

అమిన్ విలువ : రు. 4500/-

[illegible]

IN THE COURT OF THE DISTRICT JUDGE, NELLORE

O. P. No, 241 of 1987

Between:

1. Sadanala Ramanamma Arupalla Gurunadham

-Petitioners

and

Kunam alias Kunapareddy Dasaratharama Reddy

-Respondent

As per orders of this Hon'ble court that the service of notice should be effected by way of substituted service by way of publication on respondent and the same stands posted to 10-9-87 for appearance of respondent.

-Ch. Sreeramamoorthy, Advocate for petitioners

స్థాపితం : 1977

ఫోన్ : 3121



శ్రీ విఘ్నేశ్వరాయనమః

శ్రీ కామాక్షి
కమర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్

17/80, తిప్పరాజువారివీధి, నెల్లూరు-524 001

మా ఫైనాన్స్ కార్పొరేషన్ దినదిన ప్రవర్ధమానమయ్యేందుకు దోహదంచేసిన మా ఖాతాదారులు, డిపాజిటర్లు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అందరికీ

మా కంపెనీ

10 సంవత్సరములు నిండి *11* వ సంవత్సరములో అడుగిడుతున్న సందర్భంలో

ముకుళిత హస్తాలతో



కృతజ్ఞతాభివందనములు

అందజేసుకొంటున్నాం.

రేబాల వెంకటరెడ్డి
మేనేజింగ్ పార్టనర్

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001